రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

కలెక్టర్ ముజామిల్‌ఖాన్

యూనిట్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్

కారేపల్లి, డిసెంబర్ 17: స్వయం సహాయక సంఘాల ద్వారా బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ముజామిల్ ఖాన్ అన్నారు. మండల కేంద్రంలో స్వయం సహాయక సంఘం సభ్యులు నూతనంగా ఏర్పాటు చేసిన ఇందిరా మహిళాశక్తి యూనిట్లను మంగళవారం కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను బ్యాంక్ లింకేజీల ద్వారా ఇప్పిస్తుందన్నారు. అప్పులు తీసుకున్న మహిళలు ఎక్కువ లాభాలతో ఆదాయం సమకూర్చుకునే వ్యాపారాలను ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. అంతకు ముందు స్థానిక బస్టాండ్ సెంటర్‌లో ఎస్‌హెచ్‌జీ సభ్యురాలు గంగరబోయిన లక్ష్మికాంతమ్మ ఏర్పాటు చేసిన హోటల్‌లో కలెక్టర్ భోజనం చేశారు. కలెక్టర్ వెంట డీఆర్‌డీవో ఏపీడీ నూరుద్దీన్, తహసీల్దార్ సంపత్‌కుమార్, ఎంపీడీవో సురేందర్, ఎంఈవో జయరాజు, ఐకేపీ ఏపీఎం పిడమర్తి వెంకటేశ్వర్లు, ఆర్‌ఐ నర్సింహారావు, సీసీలు చైతన్య, పుష్ప, సోంద్‌సాహెబ్ పాల్గొన్నారు.

జిల్లా సదస్సులో పెన్షనర్ల సమస్యలు ప్రస్తావించాం

సత్తుపల్లిటౌన్, డిసెంబర్17: జాతీయ పెన్షనర్ల దినోత్సవం సందర్భంగా ఖమ్మం జిల్లా కేంద్రంలో జరిగిన సదస్సులో పెన్షనర్ల పెండింగ్ సమస్యలను ప్రస్తావించినట్లు సత్తుపల్లి విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కేశవరెడ్డి, భద్రుద్దీన్ తెలిపారు. సుదీర్ఘకాలం ఆర్‌అండ్‌బీ, అటవీ శాఖలో పనిచేసిన సీనియర్ పెన్షనర్లు రామిశెట్టి సుబ్బారావు, సుందరయ్య, సత్యనారాయణను కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ సత్తుపల్లి యూనిట్‌ను సత్కరించారు.

హోరాహోరీగా సీఎం కప్ క్రీడలు

ఖమ్మం సిటీ, డిసెంబర్ 17: ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో సీఎం కప్ క్రీడా పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. బరిలోకి దిగిన ఆటగాళ్లు గెలుపే లక్ష్యంగా సర్వశక్తులు ఒడ్డుతున్నారు. పోటీల్లో వారు ప్రదర్శిస్తున్న నైపుణ్యం చూపరులను ఉర్రూతలూగిస్తోంది. రెండో రోజైన మంగళవారం కబడ్డీ, బ్యాడ్మింటన్, బాస్కెట్‌బాల్ పోటీలకు పురుషులు, మహిళల విభాగాలు కలిపి పట్టణ, మండల స్థాయిల నుంచి మొత్తం 481 మంది క్రీడాకారులు హాజరయ్యారు. కేవలం మహిళా కబడ్డీ విభాగంలో 279 మంది పాల్గొనడం గమనార్హం. పోటీలను జిల్లా యువజన, క్రీడల అధికారి తుంబూరు సునీల్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఒలంపిక్ అసోసియేషన్ సెక్రెటరీ క్రిష్టఫర్‌బాబు, ఎస్‌జీఎఫ్ సెక్రెటరీ నరసింహమూర్తి, హ్యాండ్‌బాల్ అసోసియేషన్ సెక్రెటరీ డాక్టర్ రఘునందన్, అథ్లెటిక్ అసోసియేషన్ సెక్రెటరీ ఎండీ షఫీ, జూడో అసోసియేషన్ సెక్రెటరీ శ్రీనివాసరావు, టేబుల్ టెన్నీస్ అసోసియేషన్ సెక్రెటరీ సాంబమూర్తి, కరాటే అసోసియేషన్ కార్యదర్శి రాము, వాలీబాల్ కోచ్ ఎండీ అక్బర్ అలీ, ఊషు కోచ్ పరిపూర్ణాచారి, బ్యాడ్మింటన్ కోచ్ హరీష్, బాస్కెట్‌బాల్ కోచ్ చంద్రకాంత్, ఆర్చరీ కోచ్ నగేష్, స్విమ్మింగ్ కోచ్ కొండలరావు, లాన్ టెన్నీస్ కోచ్ కైలాష్, అన్ని మండలాల పీడీలు, పీఈటీలు పాల్గొన్నారు. కబడ్డీ మహిళల విభాగంలో మధిర జట్టు విజేతగా నిలువగా, సింగరేణి రన్నర్స్‌తో సరిపెట్టుకుంది. బ్యాడ్మింటన్‌లో అండర్-15 (బాలికలు), అండర్ -15 (బాలికలు, డబుల్స్) అండర్-15 మిక్స్‌డ్ డబుల్స్, అండర్-19(మహిళలు) పోటీలు పూర్తయ్యాయి. షటిల్ పోటీలు సైతం చివరి దశకు చేరుకోగా విజేతలకు డీవైఎస్‌వో తుంబూరు సునీల్‌రెడ్డి బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

ధాన్యం కొనుగోళ్లు చేయాలి

వైరాటౌన్, డిసెంబర్ 17: ప్రభుత్వం ప్రకటించిన 1262,1271 సన్నరకాల ధాన్యం కొనుగోలులో మిల్లర్లు వ్యక్తం చేస్తున్న అభ్యంతరాలు తొలగించి కొనుగోళ్లు వేగవంతం చేయాలని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డికి వినతిపత్రం అందజేశారు.

ప్రకటన

ఇందుమూలముగా నాకుయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **కల్లూరు బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యానన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **కామా ప్రవీణ్‌కుమార్**, S/o. **శాంతారావు, వయస్సు :** 38 సం॥లు, **నివాసం:** ఇ.నెం. 2-28, ముసలిమడుగు గ్రామము, వైరా మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు.కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, లైయిములు, తనఖాలు ఆగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర ఆభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.
షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా పరిషత్, వైరా మండల పరిషత్, వైరా మున్సిపాలిటీలో చేరిన బ్రాహ్మణపల్లి (ఏ.జి) గ్రామ రెవిన్యూ రికార్డులు చెందిన గృహ సహిత నివేశన స్థలము విస్తీర్ణం చ॥గ॥ 248.88ల మింజమలె విస్తీర్ణం చ॥గ॥ 125.22లు ఇందుకు సమానమగు చ॥మీటర్లు 104.69. అందుగల గృహములో దక్షిణంవైపు పార్టు ఏ.సి.సి. నిర్మాణ వైశాల్యము చ॥అ॥ 144.0లు. సదరు గృహసహిత నివేశన స్థలము వైరా మున్సిపాలిటీలో గల ఇ.నెం. 12-73గా గల గృహమునకు సమీపములో కలదు. **డాక్యుమెంట్‌నెం: 1211/2024.** గల ఆస్తినకు సరిహద్దులు : **తూర్పు:** ఇతరుల స్థలము, **పడమర :** మున్సిపాలిటీ రోడ్డు, **ఉత్తరం :** కామా ప్రవీన్ గారి పార్టు గృహము, **దక్షిణము :** కొమ్ము మల్లయ్య గారి ఖాళీ స్థలము.
పలివెల గణేష్ బాబు
అడ్వకేట్, కొత్తగూడెం.సెల్ : 9849246278

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
CHANGE OF NAME
* I, **AYESHA BEGUM** CHANGED MY NAME AS **MOHAMMAD AYESHA BEGUM,** W/O. MOHAMMAD SHOUKATH KHAN, R/O.H.No: 5-10-10, COOLI LINE, KOTHAGUDEM - 507 101, BHADRADRI KOTHAGUDEM DIST. T.G.
KMM-
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

లగచర్ల బాధితులకు అండగా బీఆర్ఎస్

లగచర్ల రైతులకు అండగా బీఆర్ఎస్ ఉంటుందని ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పేర్కొన్నారు. లగచర్ల రైతులపై అక్రమ కేసులు ఎత్తివేయాలని, వారిని వెంటనే జైలు నుంచి విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం జిల్లా వ్యాప్తంగా పార్టీ శ్రేణులు ఆందోళనలకు శ్రీకారం చుట్టారు. వాడవాడలా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహాలకు పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రాలు సమర్పించారు. పలుచోట్ల ద్విచక్రవాహన ర్యాలీలు నిర్వహించారు. ఖమ్మంలో నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ రైతులపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని, లగచర్ల రైతుల అక్రమ అరెస్టులు సిగ్గుచేటని అన్నారు.

– నమస్తే నెట్‌వర్క్

వేంసూరు : అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సత్తుపల్లిటౌన్ : అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మధిర : మాట్లాడుతున్న జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కమల్‌రాజు

పెనుబల్లి : కల్లూరులో అంబేద్కర్ విగ్రహానికి వినతి ఇస్తున్న నేతలు

విధి నిర్వహణలో పారదర్శకంగా ఉండాలి : సీపీ

కూసుమంచి, డిసెంబర్ 17: పోలీసులు విధి నిర్వహణలో పారదర్శకత ప్రదర్శించాలని సీపీ సునీల్ దత్ అన్నారు. నేలకొండపల్లి పోలీస్ స్టేషన్‌ను మంగళవారం సందర్శించిన సీపీ అన్ని అంశాలను పరిశీలించారు. ఇటీవల దంపతుల హత్యకేసులో నిందితులను పట్టుకున్న ఏసీపీ తిరుపతిరెడ్డి, సీఐ, ఎస్సై, సర్కిల్‌తో పాటు ఇతర సిబ్బందిని సీపీ ప్రశంసించారు. నేలకొండపల్లి పోలీసులకు జ్ఞాపిక అందజేశారు. కార్యక్రమంలో సీఐ సంజీవ్, ముదిగొండ సీఐ ఓ మురళి, రూరల్ సీఐ రాజు, ఎస్సై సంతోష్, సిబ్బంది పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన సీపీ సునీల్ దత్

నేర నియంత్రణలో కఠినంగా ఉండాలి

ముదిగొండ, డిసెంబర్17: నేర నియంత్రణలో కఠినంగా ఉండాలని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను ఆయన మంగళవారం సందర్శించారు. వార్షిక క్రైమ్ నివేదిక, పెండింగ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించి శాంతి భద్రతల నిర్వహణలో తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి, సిఐ మురళీ, ఎస్ఐలు గజ్జెల నరేష్, అనంతరాములు, సిబ్బంది పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల ముందస్తు అరెస్ట్

ముదిగొండ, డిసెంబర్17: సమస్యల పరిష్కారం కోసం చలో హైదరాబాద్ పిలుపునిచ్చిన నేపథ్యంలో మంగళవారం వెళ్తున్న కార్మికులను ముందుస్తుగా అరెస్ట్ చేశారు. మంగళవారం ముందస్తుగా అదుపులోకి తీసుకుని ఏడుగురిని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

వైరాటౌన్, డిసెంబర్ 17: చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని నిర్వహించడానికి హైదరాబాద్ వెళ్తున్న పంచాయతీ కార్మికులను అరెస్ట్ చేయడం అప్రజాస్వామిక చర్య అని సీపీఐ ఎంఎల్ రాష్ట్ర నాయకుడు సివై.పుల్లయ్య, పార్టీ డివిజన్ కార్యదర్శి కె.అర్జున్‌రావు, మండల కార్యదర్శి యలదొడి బాబు, కొణిజర్ల మండల కార్యదర్శి తడికకమళ్ళ సీతారాములు, బండారు భద్రయ్య అన్నారు.

కన్నతల్లిని హతమార్చాడు?

పోలీసుల అదుపులో నిందితుడు

రఘునాథపాలెం, డిసెంబర్ 17: ఖమ్మం నగర పరిధిలోని ఖానాపురంలో మంగళవారం ఓ మహిళను కన్నకొడుకే గొంతు నులిమి హత్య చేశాడు. పోలీసులు, కుటుంబసభ్యులు తెలిపిన ప్రకారం.. ఖానాపురానికి చెందిన కొప్పెర వాణి(45) గృహిణి, భర్త లక్ష్మీనారాయణ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడు. వీరికి ఇద్దరు కుమారులు త్రినాథ్, గోపినాథ్. మంగళవారం ఉదయం పని నిమిత్తం లక్ష్మీనారాయణ బయటకు వెళ్లాడు. త్రినాథ్ బంధువుల ఇంటికి రెండురోజుల క్రితం ఊరెళ్లాడు. మధ్యాహ్నం తల్లి ఇంట్లో ఉండగా చిన్న కొడుకు గోపినాథ్ డబ్బుల కోసం గొడవపడ్డాడు. కాసేపటికే గోపీనాథ్ హడావుడిగా పారిపోతుండడాన్ని గమనించిన స్థానికులు ఇంట్లోకి వచ్చిచూడగా వాణి బెడ్‌పై అపస్మారక స్థితిలో పడి ఉంది. వెంటనే స్థానికులు విషయాన్ని ఆమె భర్తకు తెలిపారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు గోపీనాథ్ ఫోన్ లొకేషన్ ద్వారా వైరాలో ఉన్నట్లు పోలీసులు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. మద్యం, జల్సాలకు అలవాటుపడిన గోపినాథ్ ప్రియురాలికి మొబైల్ ఫోన్ కొనిచ్చేందుకు తల్లిని హత్యచేసి ఒంటిపై బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్లినట్లు స్థానికులు చెబుతున్నారు.

పంచాయతీ పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ల జాబితా ప్రచురణ

ముదిగొండ, డిసెంబర్17: పంచాయతీ ఎన్నికలకు పోలింగ్ కేంద్రాలను తుది ఎంపిక చేసినట్లు ఎంపీడీవో శ్రీధర్ స్వామి తెలిపారు. మండల కేంద్రంలో మంగళవారం జాబితాను అందుబాటులో ఉంచారు.

తిరుమలాయపాలెం, డిసెంబర్ 17: మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ ఎన్నికల పోలింగ్ కేంద్రాల తుది జాబితాను మంగళవారం ఎంపీడీవో షేక్ శిలార్ ప్రదర్శించారు.

కొణిజర్ల, డిసెంబర్17: మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో, మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ పోలింగ్‌స్టేషన్ల ఫైనల్‌లిస్ట్‌ను వెల్లడి చేసినట్లు ఎంపీడీవో రోజారాణి మంగళవారం తెలిపారు. మండలంలో మొత్తం 254 వార్డులకు గాను 254 పోలింగ్‌స్టేషన్లను జిల్లా కలెక్టర్ ద్వారా గుర్తించినట్లు తెలిపారు.

సంక్షోభంలో గురుకుల సంక్షేమం

రఘునాథపాలెం బీసీ బాలికల గురుకుల హాస్టల్‌లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఏఐఎస్ఎఫ్ బృందం

రఘునాథపాలెం/ఖమ్మం ఎడ్యుకేషన్, డిసెంబర్ 17 : రాష్ట్రంలో సంక్షేమ హాస్టళ్లు సంక్షోభంలో కూరుకుపోయాయని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మడుపల్లి లక్ష్మణ్ అన్నారు. మంగళవారం రఘునాథపాలెంలోని బీసీ బాలికల గురుకుల హాస్టల్‌ను బృందం సభ్యులు సందర్శించారు. రాష్ట్రంలో ఫుడ్ పాయిజన్ ఘటనలపై రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలన్నారు. విద్యాశాఖ మంత్రిని కేటాయించకుండా, విద్యారంగంపై సమీక్ష నిర్వహించకుండా ప్రభుత్వం విద్య ఎలా బలోపేతం అవుతుందని ప్రశ్నించారు. ఇంకెంతకాలం విద్యార్థులకు పురుగుల అన్నం, నీళ్ల చారు అని మండిపడ్డారు. వరుస ఘటనలపై ముఖ్యమంత్రి బాధ్యత వహించి సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. నాయకులు నాగుల్‌మీరా, బుర్ర మనోజ్, రోహిత్, వంశీ, రాజు, సాయి, మణికంఠ పాల్గొన్నారు.

జిలాకు నలుగురు ఏఎంవీఐలు

రఘునాథపాలెం, డిసెంబర్ 17 : ఖమ్మం జిల్లా ప్రాంతీయ రవాణాశాఖ కార్యాలయానికి నలుగురు అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్లను కేటాయించారు. ఇటీవల రాష్ట్ర రవాణాశాఖలో జరిగిన ఉద్యోగ నియామకాల్లో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి నియామక పత్రాలను అందజేశారు. శిక్షణ పూర్తి చేసుకున్న ఏఎంవీఐల్లో నలుగురిని ఖమ్మంజిల్లాకు కేటాయించారు. వెల్దిగోపీకృష్ణ, గుగులోతు సుమలత, గంగావత్ దినేశ్ మంగళవారం జిల్లా ప్రాంతీయ రవాణాశాఖ కార్యాలయంలో రిపోర్ట్ చేసి విధుల్లో చేశారు. రవిచందర్‌ను వైరా రవాణాశాఖ ఆఫీస్‌కు కేటాయించారు. మరో ఏఎంవీఐ రవిచందర్ విధుల్లో చేరాల్సి ఉండగా సత్తుపల్లికి కేటాయించనున్నట్లు తెలిసింది.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ఖమ్మం రూరల్, డిసెంబర్ 17: మండలంలోని 54 మంది లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి క్యాంపు కార్యాలయంలో తుంబూరి దయాకర్‌రెడ్డి నాయకులతో కలిసి పంపిణీ చేశారు.

22న గురుదక్షిణ ఫౌండేషన్‌లో క్విజ్ పోటీలు

ఖమ్మం రూరల్, డిసెంబర్ 17: ప్రముఖ గాంధేయవాది చేకూరి కాశయ్య, ఎస్‌వీ నారాయణ జ్ఞాపకార్థం భారతీయ గణిత మేధావి శ్రీనివాసరామానుజం జయంతి పురస్కరించుకొని ఈ నెల 22న మండలంలోని కరుణగిరి ఏరియాలోని గురుదక్షిణ ఫౌండేషన్‌లో క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు గురుదక్షిణ ఫౌండేషన బాద్యులు శంకరయ్య, సత్యనారాయణ ప్రసాద్‌లు తెలిపారు. మంగళవారం వారు ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు సెల్ 9246273275కి ఈ నెల 21లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు.

రోగులకు వైద్యసేవలు అందించాలి

సత్తుపల్లిటౌన్, డిసెంబర్17: జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేసి రోగులకు విస్తృతంగా వైద్యసేవలు అందించాలని పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి ఆవుల మంగతాయి ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం స్థానిక నీలం రామచంద్రయ్య భవనంలో జరిగిన మహిళా యువజన సంగ సమావేశంలో మాట్లాడారు. వెంకటనర్సయ్య, పరిమళ వెంకటమ్మ, రాంబాబు, కామేష్, అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

అటెండెన్స్ సర్టిఫికెట్స్ అందించాలి

ఎర్రుపాలెం, డిసెంబర్17: సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులకు అటెండెన్స్ సర్టిఫికెట్స్ ఇవ్వాలని మంగళవారం ఉపాధ్యాయులు తహసీల్దార్ ఉషాశారదకు వినతిపత్రం అందజేశారు.

బోనకల్లు, డిసెంబర్17: సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించిన బోనకల్లు మండల పరిధిలోని ఉపాధ్యాయులకు అటెండెన్స్ సర్టిఫికెట్స్ ఇవ్వాలని తహసీల్దార్ అనిశెట్టి పున్నంచందర్‌కు టీఎస్‌యూటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.

దివ్యాంగులకు బస్‌పాస్ క్యాంపు

ఎర్రుపాలెం, డిసెంబర్ 17: మండల పరిధిలోని మీనవోలు గ్రామ పంచాయతీ కార్యాలయంలో 13 మంది దివ్యాంగులకు మంగళవారం బస్‌పాస్ క్యాంపు నిర్వహించి బస్‌పాస్‌లు అందించినట్లు మధిర డిపో మేనేజర్ డీ.శంకర్‌రావు తెలిపారు.

గాయపడిన వ్యక్తి మృతి

కూసుమంచి,(నేలకొండపల్లి), డిసెంబర్ 17: నేలకొండపల్లి టోల్‌గేట్ వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మంగళవారం మృతిచెందాడు. పోలీసుల కథనం మేరకు.. మండల పరిధిలోని తిరుమలాపురం గ్రామానికి చెందిన భూక్యా లాక్యా (70) తన ఇంటి నుంచి పొలానికి నడుచుకుంటూ వెళ్తుండగా ఖమ్మం నుంచి కోదాడ వైపుకు వెళ్తున్న డీసీఎం ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు 108 వాహనంలో చికిత్స నిమిత్తం నేలకొండపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి తరువాత ఖమ్మం తరలించారు. మెరుగైన వైద్యం కోసం హైద్రాబాద్ తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందాడు. కుమారుడు కోటేశ్వరరావు ఫిర్యాదు మేరకు ఎస్సై సంతోస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పాలేరులో వృద్ధురాలి మృతదేహం లభ్యం

కూసుమంచి, డిసెంబర్ 17: పాలేరు రిజర్వాయర్‌లో మంగళవారం ఓ వృద్ధురాలి మృతదేహం లభ్యమైంది. పోలీసులు తెలిపిన వివరాలు.. పాలేరు గ్రామానికి చెందిన మత్స్యకారుడు బత్తుల ఉప్పయ్య చేపల వేటకు వెళ్లగా రిజర్వాయర్‌లో వృద్ధురాలి మృతదేహం కనిపించింది. ఈ విషయాన్ని పంచాయితీ కార్యదర్శి దామోదర్‌కు చెప్పగా పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాగరాజు తెలిపారు.

ఉచిత ధ్యాన శిక్షణ

పెనుబల్లి, డిసెంబర్17: అంతర్జాతీయ ధ్యాన దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీరామచంద్రమిషన్-హార్ట్‌ఫుల్‌నెస్ ఆధ్వర్యంలో మండలంలోని వీ.ఎం.బంజరలో ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఈ నెల 19, 20, 21 తేదీల్లో మూడు రోజుల పాటు ఉచిత ధ్యాన శిక్షణ నిర్వహించడం జరుగుతుందని ఆ సంస్థ బాధ్యులు ఎం.వెంకటేశ్వరుడు, శ్రీనివాసరెడ్డి తెలిపారు.

చిట్యాల పుల్లయ్యకు ఘన నివాళి

వైరాటౌన్, డిసెంబర్ 17: తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు చిట్యాల పుల్లయ్య మంగళవారం ఉదయం ఆకస్మికంగా మృతిచెందారు. వాసిరెడ్డి రామనాథం, చెరుకూరి చలపతిరావు, కిలారు సురేందర్, మన్నేపల్లి ప్రదీప్, అయ్యప్పచౌదరి, మధుసూదన్‌రావు, వెంకటేశ్వరరావు, మేదరమెట్ల పూర్ణచంద్రరావు మృతదేహాన్ని సందర్శించి నివాళి అర్పించారు.

వేస్ట్ డీకంపోజ్ ద్రావణంతో పోషకాలు

కూసుమంచి, డిసెంబర్ 17: రైతులు వరి కొయ్యలు తగుల బెట్టకుండా డీ కంపోజ్ ద్రావణాన్ని తయారు చేసుకోవాలని మండల వ్యవసాయశాఖ అధికారి రామడుగు వాణి అన్నారు. మంగళవారం ఆమె డీకంపోజ్ ద్రావణం తయారు చేసుకునే విధానంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఈవో మాసన తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కేసులు నమోదులో కాంగ్రెస్ ముందుంది

మాట్లాడుతున్న లింగాల కమల్‌రాజు

మధిర, డిసెంబర్17: రాష్ట్రంలో కాసుల కోసం అక్రమ కేసులు నమోదు చేయడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ముందుందని జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ మధిర నియోజకవర్గ ఇన్‌చార్జి లింగాల కమల్‌రాజు విమర్శించారు. మంగళవారం బీఆర్ఎస్ పార్టీ మధిర నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో నాడు కేసీఆర్ ప్రభుత్వంలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని, కాంగ్రెస్ ప్రభుత్వంలో మాత్రం ఆందోళనలో బతుకుతున్నారన్నారు. లగచర్లలో స్వయంగా కలెక్టరే తనపై ఎటువంటి దాడి జరగలేదని చెప్పినప్పటికీ రేవంత్‌రెడ్డి సర్కారు మాత్రం రైతులపై కక్షి కట్టి అక్రమ కేసులు బనాయించిందన్నారు. ప్రభుత్వానికి గుణపాఠం చెప్పే వరకు కార్యకర్తలు, నాయకులు సిద్ధం కావాలని సూచించారు. చిత్తారు నాగేశ్వరరావు, బంధం శ్రీనివాసరావు, పెంట్యాల పుల్లయ్య, పంబి సాంబశివరావు, కటికల సత్యనారాయణరెడ్డి, అరిగె శ్రీనివాసరావు, బొగ్గుల భాస్కర్‌రెడ్డి, బొడ్డు వెంకటరామారావు, మోదుగుల నాగేశ్వరరావు, యన్నంశెట్టి శ్రీనివాసరెడ్డి, మంకెన రమేష్, వేమూరి ప్రసాద్, చావా వేణు, కోనా నరేందర్‌రెడ్డి, ఆళ్ల నాగబాబు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పీఏసీఎస్‌కు రూ.30 లక్షలు స్థల వితరణ

బోనకల్లు, డిసెంబర్ 17: మండలంలోని నారాయణపురం ప్రాథమిక సహకార పరపతి సంఘానికి రూ.30 లక్షలు విలువ చేసే 75 సెంట్ల స్థలాన్ని బత్తినేని చారిటబుల్ ట్రస్టు చైర్మన్, నారాయణపురం పీఏసీఎస్ చైర్మన్ బత్తినేని నాగప్రసాదరావు కొనుగోలు చేసి వితరణగా సొసైటీ సభ్యులకు తహసీల్దార్ అనిశెట్టి పున్నంచందర్ సమక్షంలో అందజేశారు.

రాష్ట్రస్థాయి క్రీడల్లో సర్వజ్ఞ విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులను అభినందిస్తున్న డైరెక్టర్ నాగేంద్రకుమార్

ఖమ్మం ఎడ్యుకేషన్, డిసెంబర్ 17 : సీఎం కప్ క్రీడా పోటీల్లో భాగంగా నిర్వహించిన అండర్-14, 17 టేబుల్ టెన్నిస్ పోటీల్లో నగరంలోని సర్వజ్ఞ పాఠశాల విద్యార్థులు బంగారు పతకాలు సాధించినట్లు స్కూల్ డైరెక్టర్ రాజా వాసిరెడ్డి నాగేంద్రకుమార్ తెలిపారు. పాఠశాలకు చెందిన చార్విక్, ఫజిల్ మొదటిస్థానంలో నిలిచారని పేర్కొన్నారు. విద్యార్థులు, వ్యాయామ ఉపాధ్యాయులను డైరెక్టర్ నీలిమ అభినందించారు.

అమెరికన్ మ్యాథ్స్ ఒలింపియాడ్‌లో హార్వెస్ట్ ప్రతిభ

విద్యార్థులను అభినందిస్తున్న రవిమారుత్

ఖమ్మం ఎడ్యుకేషన్, డిసెంబర్ 17 : నగరంలోని హార్వెస్ట్ పాఠశాల విద్యార్థులు అమెరికన్ మ్యాథ్స్ ఒలంపియాడ్‌లో ప్రతిభ కనబర్చినట్లు కరస్పాండెంట్ పోపూరి రవిమారుత్ మంగళవారం తెలిపారు. పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు రెండో రౌండ్‌కు ఎంపికైనట్లు పేర్కొన్నారు. విద్యార్థినులను ప్రిన్సిపాల్ పార్వతిరెడ్డి అభినందించారు.

రైతులను మోసం చేస్తే ప్రభుత్వాన్ని నిలదీయక తప్పదు

మధిర, డిసెంబర్17: ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయక తప్పదని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, సభ్యురాలు బెజవాడ రవిబాబు, మందడపు రాణి అన్నారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద రైతాంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ అనుబంధ తెలంగాణ రైతుసంఘం (ఏఐకేఎస్) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించార